

వేమకోటి సీతారామశాస్త్రి

ఆమె వెళ్లిపోయిందట.

నిట్టూర్చేను. హృదయం మూగగా రోదించింది. స్థాణువై పోయాను. ప్రకృతిలో ప్రతీ అణువూ, నన్ను స్పృశిస్తూ పరిహసిస్తోందేమో ననిపించింది.

'వెళ్దామా!' అన్నాడు శ్రీకాంత్. కళ్లు తుడుచుకుంటూ వుండగా అడిగేడు, 'ఏడుస్తున్నావా?' అని.

జీవితంలో నేనేనాడూ నవ్వలేదు. నాన్నా అమ్మా నాకు తెలిసీతెలియని వయస్సులోనే, భూమిలో కలిసిపోయారు. నేననుకుంటూను, దేవతలాంటి అమ్మ ఆదరణ, దేవుని వంటి నాన్న వాత్సల్యం పొందలేని మనిషి మనుగడ వ్యర్థమనుకుంటాను. నాకు చాలా అనుభవాలు వున్నాయి. హీనాతిహీనంగా పెరిగాను. కోర్కెల రెక్కలను సజీవంగా సమాధి చేసుకున్నాను. వారాలు చేసుకున్నాను. వీధి లాంతర్ల గుడ్డి వెలుతుర్లో, భవిష్యత్తు కోసం బంగారు కలలు కంటూ చదువుకున్నాను. అనేక చిత్రహింసలకు గురి అయ్యాను. నాకూ చాలామంది బంధువులు వున్నారు. యేం లాభం. వాళ్లు మనిషికన్నా డబ్బు విలువ యెక్కువని భావించేవారు. మగవాడిని, వోర్చుకోగలిగిన గుణం కలవాడిని కాబట్టి భరించాను.

విధాత నా జీవితంలో గుడ్డి వెలుతురు చూపించాడు. ఎస్సెల్సీ ప్యాసవగానే వుద్యోగం దొరికింది. నాకు వుద్యోగంచేయాలని వుండేదికాదు. మావూళ్లో గవర్నమెంటు హాస్పటలు వుండేది. అందులో డాక్టరు తెల్లనిబట్టల్తో, మల్లెపూవు లాంటి చిరునవ్వుల్తో, స్టెత్‌స్కోపుతో పరీక్ష చేసి రోగుల రోగాలు నివారణ చేసేవారు. పాలరాతి గచ్చు మీద లయబద్ధమైన బూట్ల చప్పుడుతో గుమ్మాలు దిగి కారు స్వంతంగా డ్రైవు చేసుకుంటూ వెళ్లిపోయేవారు. నాకూ, డాక్టరవాలని వుండేది. విశాఖపట్నంలో కొట్టుకు ఒక అణా చొప్పున చందా వేసుకున్నా చదువుకోగలననే ధైర్యం వుండేది. కానీ చదువుకోలేకపోయినాను. వాటికి బలమైన కారణాలు లేవు. అప్పట్లో ముందు జాయినవడానికి తగినంత ఆర్థిక సహాయం లభించలేదు.

వుద్యోగంలో జాయినయ్యాను. ముక్కుకు సూటిగా, నిప్పులాంటి నిజం, ఆయుధంగా పెట్టుకుని వుద్యోగం చేస్తున్నాను. నాలో వక్కటే బలహీనత. భరించలేని కోపం. పరమ శత్రువుకయినా సహాయం చేద్దామన్న కోరిక. పగను పగతోనే జయించమంటాడు శ్రీకాంత్. పగ మనిషిలో ప్రజ్వరిల్లే అహంకారం, ప్రాణంపోతే పిడికెడు బుగ్గి కన్నా యెక్కువకాదు. వుద్యోగ రీత్యా యెన్నో ప్రదేశాలు తిరిగాను. 'యేంవోయ్ యింకా పెళ్లి చేసుకోవా' అని స్నేహితులు అడిగితే, తల వంచుకుని సన్నగా సిగ్గుతో నవ్వేవాడిని. బుగ్గ మీద ఆగంటు లేకపోతే నువ్వు అచ్చంగా 'సునీల్‌దత్తువే నోయ్' అనేవారు. నిజమే వారాల వాళ్లింట్లో అమ్మాయ్ భానుకు బాదం కాయలు కోస్తూ, కొమ్మ విరిగి క్రిందపడ్డ ఫలితమది.

'గడ్డం మీది కత్తిగాటు లాంటి మచ్చ. విశాలమైన పాలభాగం, యెప్పుడూ ఆలోచించే మీ కళ్లూ నాకెంతో యిష్టం' అనేది అమ్మాళ్, నానుదుర్ని ముద్దు పెట్టుకుంటూ, పౌర్ణమి వెన్నెలలో, సన్న జాజుల మత్తు నన్నావరిస్తుండగానే ఆమె స్నేహంలోనే, జీవితమంటే యేమిటో తెలిసింది. వాళ్లింట్లో అద్దెకుండేవాడిని. ఆమె ఆయనకు రెండో భార్య.

యనెప్పుడూ వ్యాపారం మీదనే తిరుగుతూ వుంటారు. వాళ్లది మన భాషకాదు. ఆమెకు వచ్చీరాని తెలుగుభాష. నాలో యేం మంచితనం కన్పించిందో, ఆయన నాకు యిల్లు అద్దెకు యిచ్చారు. ఆమెకు వొక్కర్తే కూతురు. పేరు ప్రియ. యెపుడూ వాళ్లింటి తలుపులు వేసి వుండేవి. సాయంకాలం మాత్రం తెరిచి వుండేవి. సాయంకాలం నేను అలసటతో ఆఫీసు నుండి వచ్చేవాణ్ని. తెల్లగా బొద్దుగా అందంగా వుండే 'ప్రియ' నా రూమ్‌లోకి వచ్చేది. కాస్సేపు ఆడుకుండేవాణ్ని ప్రియతో. యింతలో నౌఖరు వచ్చి యింట్లోకి తీసికెళ్లేవాడు. ఒకనాడు ప్రియకు బిస్కట్లు ప్యాకెట్టు కొన్నాను. ప్రియకు యిచ్చాను. కాస్సే పాడుకున్న తరువాత నౌఖరు తీసికెళ్లిపోయాడు. నేను భోజనానికి బయలు దేరాను. రూమ్‌కి తాళం వేస్తున్నపుడు, ఆమె వచ్చి 'యెందుకండీ పాపాయికి బిస్కట్లు కొన్నారు. వారు తెచ్చినవే చాలా వున్నాయి. అది తినదు' అన్నారామె కోకిల కంఠంతో. వచ్చీరానీ ఆమె తెలుగు నాకు నవ్వు పుట్టించింది. 'ఫర్వాలేదు లెండి. ప్రియ నా స్నేహితురాలుగా. తేవాలనిపించింది తెచ్చాను. మీకు లేవని కాదు' అన్నాను, బయటకు నడుస్తూ. యిలా పరిచయమైంది మా స్నేహం. అపుడపుడూ ఆదివారాలలో, ఆయనతో కలసి భోజనం చేసేవాడిని. వారి మధ్య కాలం యెంతో కులాసాగా గడిచిపోయేది. మా స్నేహం సన్నిహితం కాజొచ్చింది. ఒకనాడు కరుగుతున్న సాయంసంధ్యలో నా జీవితం ఆమెకు చెప్పాను. చివర్లో పడిన కష్టాలు నెమరు వేసుకుంటూ 'నాకేమో బ్రతకాలని లేదు. బ్రతికి యేం సాధించాలని' అన్నాను రుద్ధమైన కంఠంతో. కన్నీళ్లు గూడా వచ్చాయి.

ఆమె తటాలున నా వద్దకు వచ్చి, పైట చెంగుతో నా కన్నీరు తుడిచింది. 'ఛా తప్పు. అలాగన కండి. చచ్చి యేం సాధిస్తారు. బ్రతుకు నూరేళ్ల పంట. భగవంతుడిచ్చిన బ్రతుకు వొక వరం. మీకేం మగవారు, యెంతో ధైర్యంతో వుండాలి. మీ జీవితంలో చీకటి యెంత కాలం వుంటుంది. తప్పకుండా వెలుగు వస్తుంది. మీరు గొప్పవారవుతారు. పళని స్వామి మిమ్మల్ని అదృష్టంలో ఓలలాడిస్తాడు. వొట్టు' అందామె నా చేతిలో చెయి వేస్తూ. అంతే!

నైతికంగా నేను పతనమయినానేమో ననిపించింది. నమ్మకద్రోహం చేస్తున్నానేమోననిపించింది, నాకు చాలాసార్లు. ఆమె యౌవన సౌందర్యపు వెలుగు, ఆత్మీయత చూపించిన ప్రేమ అభిమానం నాకెంతో వుత్సాహాన్ని, ధైర్యాన్ని, మనోవికాసాన్ని కలిగించేవి. పూర్వంలా ఆయన యెదుట ధైర్యంగా మాట్లాడలేక పోయేవాడిని. ఒకనాటి రాత్రి తీరని కాంక్షలా వెలుగుతున్న ట్రాన్సుఫార్మరు బల్బు కాంతిలో, కెంపు రంగు పట్టుచీరె, అదే రంగు రవిక వేసుకుని, జ్యోతిలా కళ్లలో కాంతిని నింపుకుంటూ "మీరిలా సామాన్యుడిగా వుండటం నా కిష్టంలేదు." అందామె తన ఒడిలో వున్న నా నుదుర్ని ముద్దు పెట్టుకుంటూ.

'అంటే అసామాన్యుణ్నిగా వుండాలన్నమాట' అన్నాను.

'అబ్బ మీ తెలుగు మాటలు నాకు సమంగా అర్థం కావు. నే చెప్పేది వినండి 'అందామె చిరుకోపం ప్రదర్శిస్తూ.

'చిత్రం దేవిగారికి ఆగ్రహం వచ్చినట్లు వుంది. సెలవివ్వండి' అన్నాను.

'మీరు రోజూ వేసుకునే బట్టలు బాగులేవు. సమాజంలో యెంతో హుందాగా వుండాలి. వ్యక్తిగతంగా యెంత విలువ వున్నా, మంచిబట్టలు వేసుకుంటేనేగానీ రాణించరు. మీ ఉన్నతిని నేను, చూడాలి." అంటూ బీరువా దగ్గరి కెళ్లి, రెండు కొత్త పదిరూపాయల నోట్ల కట్టలు, నా వొళ్లో వేస్తూ, చిన్నపెట్టెలో కొత్త కెంపు వుంగరం నా చేతికి తొడుగుతూ 'యీ రెండు వేలతో మీరు మంచి బట్టలు కొనుక్కోండి. మీ డబ్బూ,నా డబ్బూ అనే భేదంలేదు. కాదనకండి' అందామె ప్రాథేయపడుతూ. నేను చివాల్న లేచాను. సౌందర్యపు మత్తు వదలిపోయింది. డబ్బు గొప్పది. కాదనలేను. కానీ నాకు దాని మీద సదభిప్రాయం లేదు. అందులోనూ స్త్రీ ధనం. యిప్పటికే చాలా దిగజారిపోయాను. డబ్బు కన్నా మనుష్యుల మంచితనం మీదనే నా జీవితం పోవాలని కోరిక. వుంగరాన్ని తీస్తూ, మృదువుగా ఆమెకిస్తూ 'జీవితంలో నేను యెంతో అదృష్టవంతుణ్ని. యెవ్వరికీ లభించని, అపూర్వమయిన ప్రేమ నాకు లభించింది. నా కింకేం కావాలని లేదు. ఈ క్షణం నీ ఒడిలో ప్రాణాలు వొదిలితే బాగుంటుందనిపిస్తోంది. యిలా వెళ్లి పోనీ, నా జీవితం దేవి' అన్నాను. ఆమెకు కోపం వచ్చింది.

"అంతేనా" అందామె. నేను తలవూపాను.

'అయితే నాతో మాట్లాడకండి' అంది చిన్న పిల్లలా.

'అలాగే' అని రూమ్‌కు వచ్చేశాను. వారంరోజుల వరకూ మరి మాట్లాడలేదు. నాకూ అలాగే, ఆఫీసు యినస్పెక్షను తొందర్లో తీరిక లేకపోయింది. పెద్దాఫీసరు నేను చేసిన ఆఫీసుపనిని ప్రశంసించారని ఆయన వెళ్లిన మర్నాడే నన్ను హెడ్డాఫీసుకు ట్రాన్సుఫరు చేసినట్లు వైరు.

మర్నా డాదివారం. వారింట్లో భోజనం చేస్తూ ఆయనతో చెప్పాను బదిలీ సంగతి. ఆయన ఆశ్చర్యపోయారు. "మీరు వెళ్లిపోతే యెలాగండీ. మీరున్నారనే గొప్ప ధైర్యంగా వుండేది. కాన్సెలు చేయించుకోలేరూ" అన్నారు. నిజమే ఆర్డర్లు కాన్సిలు చేయించుకోవచ్చు. కానీ నాకు మాత్రం చేయించుకోవాలనిపించలేదు "ప్రియకు వారివద్ద చాలా చేరిక" అందామె. మాతిలో నుండి కంఠం విన్పించినట్లుగా వుంది. 'అంతేనా' అన్నట్లు ఆమె వైపు చూశాను. ఆమె నా వైపు చూస్తూ కోపంగా తల తిప్పేసుకుంది. నేను నవ్వుకున్నాను.

యిది జరిగిన మూడోరోజున, ఆయన మళ్లీ తిరువయ్యూరు వెళ్లిపోయారు. ఆ రాత్రి వొంటి గంట తరువాత ఆమె నా రూమ్‌కు వచ్చింది. "నిజంగా వెళ్లిపోతారా?" కన్నీళ్లు చక్రాల్లా తిరుగుతూ వుండగానే అడిగింది. పాల నురగ లాంటి తెల్లనిచీరతో ఆమె దేవతలా మిలమిల మెరిసిపోతున్నది. వారం పదిరోజులుగా యీ సౌందర్యరాశికి యెందుకు దూరమయినానా అన్న భావం నాలో స్ఫురించింది. నాకామె ప్రశ్నకు సమాధానం చెప్పాలని తోచలేదు.

"ఆగండి... ముందు నా ప్రశ్నకు సమాధానం చెప్పండి" అందామె దూరం జరుగుతూ. నేను తప్పదని చెప్పాను. నా భుజమంతా ఆమె కన్నీటితో తడిసింది. "యేమైనా మీ మగవారింత కఠిన హృదయులనుకోలేదు" అందామె. మరింకామె మాట్లాడలేకపోయింది. జీవితంలో లభ్యమయిన అదృష్టదేవతను కావాలనే వొదులుకుంటున్నానేమో ననిపించింది.

కాలం, వయస్సు మనకోసం ఆగదు. ఆ రోజు రానే వచ్చింది. ఆఫీసులో ఘనంగా టీపార్టీయిచ్చారు. బజారు కెళ్లి బుద్ధుని దంతపు బొమ్మ, వెండి కుంకుమ భరణి, ప్రియకు ఫ్రాకులు కొన్నాను. యింటికి వచ్చాను. పెట్లో యెపుడో మా గోపాలం పంపిన తాజమహల్ ఒరిజనల్ ఫోటోవుంది. వాడు అపుడొక రైల్వే వుద్యోగి. వాడు ఫోటో పంపిస్తూ రాసిన వుత్తరం దొరికింది. చరిత్ర కందని సత్యాల మధ్య తాజమహల్ ప్రతిభ యినుమడించి పోతున్నది. తాజమహల్ చూసిన తరువాత నా కేమనిపించిందంటే మనిషి పతనానికీ వున్నతికీ 'ప్రేమే' కారణమనిపిస్తోంది. శలవుపెట్టి కొన్నాళ్లువుందువు గాని రా అని రాశాడు. వాడొక భగ్నప్రేమికుడు. దాన్ని తట్టుకోలేక, విధిని యెదిరించలేక దూరంగా ఉత్తర్ ప్రదేశ్‌లో వుంటున్నాడు.

మర్నాడు తెల్లవారు జామున ప్రయాణం. ఆరాత్రే నేను తెచ్చినవన్నీ ఆమెకిచ్చాను. ఆమె ఏడుస్తోంది. ఆమెను వోదార్చాను.

'మీకు తెలియదు. నేను మీతో వచ్చేస్తాను స్వేచ్ఛగా జీవిద్దాం. మనకేలోటూ వుండదు.' అంటూ సూట్‌కేస్ తెరచింది. దాన్నిండా నోట్ల కట్టలు బంగారం, ఒక తరం రాజులాగ జీవితం గడప వచ్చు వాటితో.

అప్రతిభుడనయ్యాను. అభిమానం ప్రేమ, అనేవి సాంఘిక బంధాల కతీతమైనవా అని భయపడ్డాను. యేం సమాధానం చెప్పను. కన్నీరు సెలయేరులా పారుతున్న ఆ కలకంఠికి. ఆమె నన్ను విడిచి వుండలేదేమోననిపిస్తోంది. వెన్నెల్లో సన్నజాజులు నన్ను వెక్కిరిస్తున్నాయి. "యేంటి నీ నిర్ణయం. నీకంటూ ఒక జీవితంవుంది. పాపాయి వుంది. సహృదయుడైన భర్త వున్నాడు. ఒక పరిధిలో స్థిరపడిపోయిన నీ జీవితం బలవంతంగా యెందుకు నాశనం కావాలని కోరుకుంటావు. సమాజము హర్షించదు......" కాస్సేపు ఆగాను. ఆమె నా కళ్లలోకి చూస్తున్నది.

'అదిగో అలాగే చూడకు. నీ సౌందర్యపు వెలుగును భరించలేను. మన మిప్పటికే నైతికంగా దిగజారిపోయాం. కానీ పతన మవలేదు. యిది యే జన్మజన్మాల రుణానుబంధమో. నన్ను క్షమించు. నేను పిరికివాణ్ణి కాకపోయినా నీ సాహసం, సహించే సమర్థత నాలోలేదు. నన్ను మన్నించు. కలకాలం నీ పసుపు కుంకుమ వర్థిల్లి పండువంటి జీవితం గడపాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను". నాకూ కన్నీరు వచ్చింది. చీకటి భరించాల్సిన క్షణాలు వస్తాయి.

ఆ క్షణంలో ఆమె నాతో లీనమైపోయింది. రాగరంజితమైన, ఆమె పెదవుల్లో, వదనంలో, కాటుక కండ్లలో నా ప్రతిరూపం కన్పించింది. ఆరాత్రి రాత్రిలా వుండిపోతే బావుండునేమో ననిపించింది. తెల్లవారు జామువరకూ అలాగే చైతన్య రహితులమై యేం మాట్లాడుకోవాలో తెలియని స్థితిలో వుండిపోయాం. "నన్ను మర్చిపోతారా" అందామె రుద్ధకంఠంతో. 'లేదు. యెలా మర్చి

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
అయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

అధైర్య పడవద్దు
శాస్త్రీయమైన, నిజమైన SEX-ADVICE పొందవచ్చును. మీకు ఉన్న లక్షణములు వ్రాయుచూ, యికా వివరాలకు కవరు పంపేది.
డా. రత్నం&సన్స్, (Estd 1904)
మేకపేట బిల్డింగ్స్, New
(అజంపూరా మార్కెట్ వద్ద)
హైదరాబాద్—36 ఆం. ప్ర.

అపూర్వమైన నవల
జీవన సంగీతం
(ప్రియంవద కరుణ గాధ)
రచన : "హృదయం"
లైబ్రరీ ప్రతి ... రు. 7—50
పాప్యులర్ ప్రతి ... రు 5—00
దేనికైనా పోస్టు ఖర్చులు ఉచితం
ప్రేమచంద్ పబ్లికేషన్స్
విజయవాడ-1.

ఉచితము! ఉచితము!!!
తెల్ల మచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1924 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. నాలుగురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, అపైనకొన్నిరోజుల్లో నేపూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇవ్వబడును. నకలునుచూచి మోసపోకండి.
Bengal Ayurved Bhawan
P. O Katri Sarai (Gaya) India

# కిరణ్మయి

పోతాను. నా హృదయంలో దాచుకుంటాను' అన్నాను దగ్గరికి తీసుకుంటూ. 'కాదనకండి' అంటూ కెంపు వుంగరం వేలికి తొడిగింది. కెంపుమీద ఆమె కన్నీటి బొట్టు క్షణం నిలిచి జారిపోయింది. అంతే!

కొత్తపట్నం వచ్చాను. కొత్త పరిసరాలు. రోజా ఆమె జ్ఞాపకం వచ్చేది. ఒక్కొక్కసారి వెళ్దామా అన్న భ్రాంతి కలిగేది. కానీ మనస్సును కట్టేశాను. కోర్కెల గుర్రాలను కదలనివ్వలేదు. జీవితంలో స్తబ్దత యేర్పడింది కొంతకాలం. అలాంటి సమయంలో శ్రీకాంత్ స్నేహమయింది. కాఫీ హోటల్లో మా పరిచయం. నా వయస్సే వుంటుంది. హ్యూమరస్‌గా మాట్లాడుతాడు. కుశల ప్రశ్నల అనంతరం, మా యిద్దరిమధ్యా స్నేహం జాజిలతలా పెనవేసుకుపోయింది. రోజూ సాయంకాలం యిద్దరం కాఫీ తాగి, నదిఒడ్డుకో, పార్కుకో షికారు పోయేవాళ్లం.

"యెదటివారి సంతోషం పంచుకోవటంలో యెంత ఆనందంవుందో, అలాగే యెదటివారి కష్టాలను, తనవిగా భావించినప్పుడే, స్నేహంలో మానవత వికసిస్తుం"దంటాడు శ్రీకాంత్. మీరూ, మీరూ, అనుకున్నవాళ్లమల్లా యేక వచన ప్రయోగములోకి వచ్చాం. అతను కథలు రాస్తాడట. నాకు కథలు చదివే అలవాటులేదు.

"నువ్వు నామీద కథరాయి" అన్నాను, నది ఒడ్డున యిసికతీసుకుని గుప్పెట్లో పోస్తూ. నవ్వేశాడు.

'యేమిటి నీకథ' అన్నాడు. నేనూ నవ్వేశాను. కానీ, ఒకనాడు చెప్పాను. యిసికలో అతని కన్నీటి బొట్టు జారింది. "మనుష్యుల నెందర్నో చూశాను. యెంతోమంది స్నేహితులున్నారు. కానీ నాకు నీలాంటి వుత్తముడు తారసిల్లలేదు. నీలాంటి స్నేహితుడున్నందుకు, నాకు గర్వంగావుంది" అన్నాడు కౌగలించుకుంటూ.

తర్వాత వారం రోజులు శ్రీకాంత్ కన్పించలేదు. తను వూరు వెళ్తున్నానని, వారం రోజులవుతుందని చెప్పాడు. ఒకనాడు రాత్రి భోజనం చేసి వస్తూంటే పట్నానికి అరమైలు దూరంలో, యిల్లు కాలిపోతున్న మంటలు కనుపించాయి, పల్లెలో. నాకు అగ్ని అంటే యెక్కడాలేని సాహసం వచ్చేస్తుంది. ఉద్రేకం వస్తుంది. మా అమ్మ యింటి అగ్ని ప్రమాదంలో కాలి చనిపోయిందట. పల్లెకు పరిగెత్తుకుంటూ వెళ్లాను. అగ్ని దేవుడు నన్నాహ్వానిస్తున్నట్లుగా కరాళ నాలికలు చాస్తున్నాడు. రోదనలు, ఆక్రందనలు ప్రతిధ్వనిస్తున్నాయి. జనం బిందెల నీళ్లతో, అగ్నిదేవుడ్ని సంతృప్తి పరచాలని చూస్తున్నారు. యెవరో ఒక ముసలామె 'బాబూ నా బిడ్డల్ని రక్షించండి' అంటూ ఆక్రందన చేస్తున్నది. నేనాయింటిలోకి దూకాను. పదిహేడేళ్ల అమ్మాయి, వంటింట్లో, క్షణంలో తనను కౌగలించుకోబోతున్న అగ్నిదేవుడ్ని చూచి భయవిహ్వలయ్యై ఆక్రందన చేస్తోంది. ఆమెను తప్పించాను. ఆమె దీనంగా నావైపు చూస్తూ 'మా అక్క, పసిపాప' అంది యింకో గదిచూపిస్తూ. అక్కడికి వెళ్లాను. పురిటి మంచం అంటుకుంటోంది. పసిగుడ్డు కేరుమని యేడుస్తోంది. తల్లికి వంటిమీద చైతన్యం లేదు. బిడ్డను తీసుకుని బయట కందించాను. చైతన్య రహితురాలైన ఆమెను, బయట కందించాను. వెంటనే నా తలమీద కాలుతున్న బరువైన రాట ముంగిట్లోనే పడింది. అంతే!

నాకు స్పృహ వచ్చేసరికి, హాస్పటలు మందు వాసన తగిలింది. మెత్తని పరుపు తగిలింది. నా కళ్లకు గంతలు కట్టబడి వున్నాయి. కళ్లకు గంతలు విప్పుకుంటూ 'డాక్టర్' అని పిలిచాను. యింతలో ఒక కోమల హస్తం నా ప్రయత్నాన్ని విరమింపజేసింది.

'ఆవేశపడకండి. డాక్టరు ఒక గంటలోవస్తారు.' అంది కోకిల కంఠం, గుర్తించాను. ఆమె నర్సు. నాకు హాస్పటల్లో వుండటం అదే మొదటిసారి. డాక్టరు వచ్చారు.

"మీరు గొప్ప సాహసంతో ముగ్గురి ప్రాణాలు కాపాడారు. అభినందిస్తున్నాను. మీకు నుదిటికి బలమైన గాయాలు తగిలాయి. కండ్లకు కూడా ఎఫెక్టు యిస్తుందేమోనని జాగ్రత్త తీసుకున్నాం. భయపడకండి. మీకు చూపువస్తుంది." అన్నారు మృదువుగా. నేను భయపడ్డాను. "అయితే డాక్టర్ నాకు చూపుపోయిందా" అన్నాను రోదిస్తున్న హృదయంతో. డాక్టరు తడబడ్డారు. "అంటే... అంటే... పోయిందని కాదు. పోతుందేమోనన్న భయంతో తగిన జాగ్రత్తలు తీసుకున్నాం." అన్నారు అనునయంగా. అప్పటికిగానీ నాకు జ్ఞాపకము రాలేదు. "నాకేమీ కన్పించటంలేదు" అని అరచి తెలివి తప్పిన సందర్భం. డాక్టరు వెళ్లిపోయారు. మళ్లీ కోకిలకంఠం.

'మీకేం కావాలన్నా నన్ను పిలవండి' అందామె.

'మీపేరు' అనడిగాను.

'కిరణ్మయి' అంది. పేరు యెంతో బాగుందనుకున్నాను. మధ్యాహ్నం పాలు రొట్టె తెచ్చిందామె. నాకు రొట్టె సరిపడదు. యీ మాట చెప్పాను. ఒంట్లో జ్వరం వుంది. యీ పూట తీసుకోమని బ్రతిమాలింది. తినిపించింది. "కిరణ్మయిగారూ, నాకు కళ్లు మళ్లీ వస్తాయంటారా!" అని పిచ్చిగా అడిగాను. పూర్తిగా పుట్టుగుడ్డినయినా యింత బాధనిపించదు కానీ, కొంత వెలుగు చూసిన రంగుల ప్రపంచం నుండి అనుభవం పెనవేసుకున్న జాతి జీవిత దృశ్యాలను చూసిన మనస్సు అంధకారంలోకి పోవడానికి మనస్కరించలేదు.

ఆ ఆలోచనలోనే దుఃఖం వచ్చేసింది.

'మీరు అధైర్య పడకండి. తప్పకుండా వస్తాయి. మీకు కళ్ళువచ్చే పూచీ బాధ్యతనాది.' అందామె నా చేతిని మృదువుగా నొక్కుతూ.

సాయంత్రం శ్రీకాంత్ వచ్చాడు. ఆప్యాయంగా శరీరాన్ని నిమురుతూ "గొప్ప ప్రమాదం జరిగిపోయింది. విన్నాను. భగవంతుడు త్వరలోనే నీకు స్వాస్థ్యత చేకూరుస్తాడు. నీకేం భయంలేదు. అన్నిటికీ నేను వున్నాను." అన్నాడు. "శ్రీకాంత్ నాకు నిజంగా కళ్లు వస్తాయనుకుంటావా" అని బావురుమన్నాను. "జీవితంలో చీకటి చూడటం తటస్థిస్తే, నా జీవితంగూడా చీకటిలోనే కరిగిపోతుంది" అన్నాను శ్రీకాంత్‌ని కౌగలించుకుంటూ. "మిస్టర్ రవీ మీరు విపరీతంగా ఆలోచించవద్దని, మానసి

ంగా బాధపడవద్దని డాక్టరుగారు చెప్పారు. అలా బాధపడితే మెదడు నాళాలద్వారా కండ్లకు మరీ బాధ కలుగవచ్చు.'' అంది కిరణ్మయి, యింజక్షనిస్తూ. ''నిజమే. మానసికంగా ఆలోచనలు పెట్టుకోకు. వారి సలహాను పాటించు'' అన్నాడు శ్రీకాంత్. శ్రీకాంత్‌ని కిరణ్మయికి పరిచయం చేశాను. కాస్సేపు పిచ్చాపాటీ మాట్లాడిన తరువాత, శ్రీకాంత్ వెళ్లిపోతూ, 'నువ్వేమీ అధైర్యపడకు. నీకోసం ప్రాణం యిచ్చేస్తాను. నన్ను తమ్మునిగా భావించు యింటి నుండి భోజనం పంపిస్తాను'' అన్నాడు.

మా వార్డులో అప్పుడప్పుడూ రోగులు వచ్చిపోతూ వుండేవారు. హాస్పటలు నాకో కొత్త ఫిలాసఫీ నేర్పింది. వీటన్నిటికీ అతీతంగా, మనస్సును కిరణ్మయి దూరంగా తీసుకుపోయేది. వేడినీళ్లతో స్పంజింగ్ యిచ్చేది. శ్రద్ధగా నా అవసరాలు కనుక్కునేది. వేడి వేడి భోజనం కొసరి, కొసరి తినిపించేది. ఆ సమయంలో మా అమ్మ స్వరూపం శిధిగా కన్పించేది. వద్దన్నా పళ్లూ, అవీ తెచ్చి యిచ్చేది.

''మీకు చాలా రుణపడిపోతున్నాను కిరణ్మయీ'' అనేవాడిని. ''మీరు భలేవారే. యిది నా డ్యూటీ'' అనేది నవ్వుతూ. అయినా అంతరాంతరాల్లో నాకు కళ్లు రావనే అపనమ్మకం కరిగిపోయింది. మెల్లగా స్లీపింగు టాబ్లెట్లు సంపాదించాను, జీవితపు పరిహార్ధుల్ని దాటిపోవాలని. శ్రీకాంత్ రోజూ సాయంకాలం వస్తూ వుండేవాడు. సరదాగా కాలం గడిచిపోయేది. కొన్ని రోజుల తరువాత నాకండ్లు కట్లు, చీకటి గదిలో విప్పారు. వెలుగును చూడమన్నారు, నాకు కన్పించలేదు. ఏడుస్తూ డాక్టరు చేతులు పట్టుకున్నాను.

# కిరణ్మయి

'అధైర్యం రోగాన్ని రెట్టింపు చేస్తుంది. మా ప్రయత్నాలు చేస్తున్నాం. యిరో పదిహేను రోజుల్లో కళ్లు తప్పకుండా వస్తాయి. మాతో కోపరేట్ చెయ్యండి'. అన్నారు డాక్టరు వోదారుస్తూ. అప్పటికే నేనొక నిర్ణయానికి వచ్చేశాను. శ్రీకాంత్‌ని కౌగలించుకుని ఆఖరిసారిగా యేడ్చేశాను.

ఆరాత్రి, అర్ధరాత్రి గుప్పెడు స్లీపింగు పిల్సు తీసుకోబోతున్న నా చేతిని, ఒక మృదుహస్తం బలంగా ఆటంకపరచింది.

''నేనింకా బ్రతికే వున్నాను. ఆత్మ హత్య మహా పాపం'' అంది కఠినంగా. ఆమెలో అలాంటి కాఠిన్యత వినడం అదే మొదటిసారి. సముద్రం చెలయలి కట్ట దాటి పోయినట్లయింది నాకు దుఃఖం.

''నా కెవ్వరూ లేరు. నేనెందుకు బ్రతకాలి. ఈ అంధకార ప్రపంచం నాకెందుకు. అందులోనూ, యిలాంటి పరిస్థితిలోనూ, యివాళ కాకపోతే రేపు; యీ రాపినా యెపుడో ఒకరోజు చచ్చిపోతాను.'' అన్నాను శోకిస్తూ.

''యెవ్వరూ లేకపోవట మేమిటి. నేను మీకేమీ కానా. మేమంతా మీకు వున్నాం.'' అందామె. ''అయినా జీవితంలో అంత పెసిమిజం పనికిరాదు'' అంది చివరిసారిగా.

''నైరాశ్యత కాకపోతే నాకు మిగిలిందేమిటి?''

''మీకు మిగలని దేమిటో చెప్పండి.'' యెదురు ప్రశ్న. యేం సమాధానం చెప్పను.

చాలా క్షణాలు మా యిద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యంచేసింది. క్షణమాగి, అకస్మాత్తుగా, ''కిరణ్మయీ! నా జీవితంలో నీవు ప్రవేశించగలవా!'' అని అడిగాను, అవేశంగా.... తర్వాత యెందుకు అడిగానా అని సిగ్గుపడ్డాను. కొన్ని క్షణాలసేపు ఆమె మాట్లాడలేదు. ఆమె ఆలోచిస్తున్నదను కుంటాను. చివరకు మెల్లగా నా చేయినొక్కుతూ, ''ఓ! తప్పకుండా. కానీ నేను మీ కులందానుకదా?'' అంది. ''నాకు అలాంటి చాదస్తాలు లేవు. మంచి గంధంలాంటి మంచి మనస్సు, మానవతే మనిషికి కులం వంటివి'' అన్నాను.

''కానీ ఒక్క షరతు. మీరు జీవితంలో నైరాశ్యత చంపుకోవాలి. యెలాంటి విషమ పరిస్థితులలోనూ, ఆత్మహత్యకు ప్రయత్నించకూడదు. మీకు కళ్లు తప్పకుండా వస్తాయి'' అంది, ఒట్టు వేయించుకుంటూ.

నాలో వేయి యింద్ర ధనస్సులు వెల్లి విరిశాయి. నా జీవితానికి ఒక నిర్దిష్టమైన మార్గం యేర్పడుతుందని పొంగిపోయాను. పంచ పంచ ఉషఃకాలంలో మంచు బిందువులు విరిసిన మల్లె మొగ్గని తాకినట్లుగా నా హృదయం అనుభూతి పొందింది. ఒకనాటి సంధ్యారాగంలో ఆమె నాకు మందు తాగిస్తూ వుండగా 'కిరణ్మయీ, నువ్వెలావుంటావు' అని అడిగాను, అంధకారమైన, నా వూహాల వూయెలలో కిరణ్మయి స్వరూపం వూహించుకుంటూ.

''దేవతలా'' అంది కిలకిల నవ్వుతూ, మృదువుగా నా చేయిని విడిపించుకుంటూ.

''కిరణ్మయీ'' అని పిలిచాను. ఆమె పలికింది.

''నా గురించి నీకేమనిపిస్తోంది. చెప్పు'' అని అడిగాను.

''చెప్పనా'' అంది. నేను ఏరేనన్నాను.

''జీవిత పోరాటంలో, బాగా అలసిపోయి, ఎడారిలో పయనిస్తూ, చల్లని నీడవంటి హృదయం, చల్లని నీళ్లు కావాలనుకునే వ్యక్తి'' అంది ఆర్ద్రంగా.


నేనెపుడో కిరణ్మయితో జీవితం వూహించుకున్నాను. చక్కని యిల్లు, చుట్టూ ఫెన్సింగు, గార్డెను, పగలల్లా వుద్యోగం చేసి, సాయంకాలం అలసటను తప్పనిసరిగా తీసుకొచ్చే వదనారవిందాలు, మల్లెపూలు, సన్నజాజులు, చిలిపి కయ్యాలు. యివన్నీ ఆమెతో చెప్పాను. ఆమె శ్రద్ధగా వింది. క్షణంలో ఆమె కన్నీరు నా ముంజేతిమీద వేడిగా పడింది.

'కిరణ్మయీ యేడుస్తున్నావా' అనడిగాను. ఆమె తడబడుతూ ''లేదు. లేదు. యేదో అవ్యక్తానందంలో ఆనందభాష్పాలు'' అంది.

తర్వాత శ్రీకాంత్ వచ్చాడు. అతనితో యీ విషయం చెప్పాను. అతను చాలా సంతోషించాడు. 'కిరణ్మయి నా జీవితంలో వెలుగు నింపుతున్నాదోయ్' అన్నాను గర్వంగా. ''రేపు నీకు డాక్టరు కట్లు విప్పుతాడు'' అన్నాడు శ్రీకాంత్. నా గుండెల్లో రైళ్ళు పరిగెట్టాయి.

ఆరాత్రి నాకు కిరణ్మయి భోజనం తినిపిస్తున్నది. చేతుల గాజులు గలగల శబ్దం, మంజులంగా విన్పించింది. ఆ ప్రదేశమంతా సెంటు వాసనలతో ఆహ్లాదంగా వుంది.

'కిరణ్మయీ! మస్తీలో వచ్చావా, పోలీసునాళ్ళ ఉపయోగించేటట్టు [illegible]'' నవ్వుకుంటూ అడిగాను. ''[illegible] అయిపోయింది'' [illegible] [illegible]



"కిరణ్మయీ, రేపు నాకట్లు విప్పుతారు. రేపు నీవ్వాని ముఖమూ చూడను. ముందుగా, చిరునవ్వులు చిందులాడే, నీ మనోహర వదనారవిందాన్ని చూడాలి. నువ్వు నా దగ్గిరే వుండాలి, ఆ సమయము" అన్నాను ఆమె చేయి పట్టుకుంటూ.

"ఓ. తప్పకుండా" అంది, తటాలున ఆమె నా నుదుటన్నే ముద్దుపెట్టుకుంటూ.

మర్నాడుదయం, నా మనస్సెంతో, ఆహ్లాదకరంగానూ, ఆందోళనకరంగానూ వుంది. డార్కు రూమ్‌లోకి తీసికెళ్లారు. కట్లు విప్పారు. కాంతిని చూడమన్నారు. నాకేమో ముందు మసగ, మసగ్గా కన్పించింది. యెంతో ఆదుర్దాగా చూశాను. కొంత సేపటికి కాంతి కిరణాలు కన్పించాయి. బయటకు వచ్చాను. పచ్చని లాన్సులో వున్న క్రోటన్ మొక్కలు, చిరుగాలికి వూగుతూ, మళ్లీ కాంతివంతమైన రంగుల ప్రపంచంలోకి నన్నాహ్వానించాయి.

'హలో' అన్నాడు శ్రీకాంత్. ఫుల్‌సూట్‌లో వున్నాడు. 'విష్‌యూ గుడ్ హెల్తు అండ్ హాపీ లైఫ్' అంటూ గులాబీ పూలతో తయారుచేసిన బొకే యిచ్చాడు. ఆనందంతో శ్రీకాంత్‌తో కరచాలనం చేశాను. నా మనస్సంతా కిరణ్మయినే చూడాలనివుంది. ఆమె వార్డులో యింజక్షన్సిస్తూ వుంటుం దీపాటికి.

"పద. నా కిరణ్మయిని చూడాలనివుంది. యీ రోజునుండీ నా జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమవుతుంది. ఆమెకు కానుకగా, యీ గులాబీలనివ్వాలి." అన్నాను అడుగు ముందుకువేస్తూ.

"సారీ" అన్నాడు శ్రీకాంత్. అంతే! వేసిన అడుగు ఆగిపోయింది.

'యేం' అన్నాను సందేహంగా అతని వంక చూస్తూ.

'ఆమెకు హైద్రాబాద్ ట్రాన్సుఫరయిపోయింది. నిన్నరాత్రి జనతాకు వెళ్లిపోయింది' అన్నాడు.

నా కాళ్లకింద భూమి బద్దలైనట్లుగా భావించాను.

"నేను నమ్మిన, నన్ను నమ్మించిన కిరణ్మయి నాకు మోసం చేసిందా శ్రీ...." అన్నాను నీరసంగా.

యిద్దరం కలసి మౌనంగా నడుస్తున్నాం. వేలినున్న కెంపు వుంగరం సూర్యకాంతికి మెరుస్తున్నది. "నీకో విషయం చెబుదామనుకుంటున్నాను. యేమనుకోవద్దు" అన్నాడు శ్రీకాంత్. అతని కళ్లలో నీళ్లు చక్రాల్లా తిరుగుతున్నాయి.

"ఆమె నిన్ను మోసం చేయలేదు. సెంటిమెంటల్‌గా బాధపడుతున్న నీకు, విపరీతమైన ఆలోచనలవల్ల, నీ మెదడులో కంటి సంబంధమైన రక్తనాళాలు దెబ్బతింటాయేమోనన్న భయంతో, నిన్ను రక్షించింది. నీకు చూపువచ్చేటట్లుగా చేసింది" అన్నాడు శ్రీకాంత్.

"అయితే మరి....." నా ప్రశ్న పూర్తికాలేదింకా.

"నేను యీవూరినుండి ఒకటి రెండు రోజులలో వెళ్లిపోతున్నాను రవీ! కిరణ్మయి నాభార్య" అన్నాడు శ్రీకాంత్ నన్ను కౌగలించుకుంటూ... ●


ఓం! తత్! సత్!

# సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

## 'మేల్ మాయిల్ మందు'

(Regd)



దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొక్కులు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురులు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదములందు నల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

**1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 10/- తపాల ఖర్చు రు. 2/-**

**8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 4-50 తపాల ఖర్చు రు. 1-50**

సిద్ధ డాక్టర్

## కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

*5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)*



నిరాశ చెందవద్దు

దాంపత్య జీవితంలోని బలహీనతగూర్చి మీరు చింతపడవద్దు

## జీవన స్పెషల్



రుచియైన ఆయుర్వేదటానిక్. ఉత్తమగుణములుగలది. కోల్పోయినశక్తినిచేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనులుగా నుందురు.

**ఎక్కువ ఫలితానికి :-**

పాలువాడటం మంచిది – కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను – గుడ్లు వాడరాదు.

**ముఖ్య గమనిక :** జీవన స్పెషల్ మీ దేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట వాల ఆవసరం. లేనియెడల లావై పోదురు. లేక దాంపత్య వాంఛ అధికమగును. ఆరోగ్యం, బలం చేకూరిన వెంటనే మానివేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు 10/-

## అమృత లేపనం (పురుషులకు మాత్రము)

దాంపత్య జీవితములో తీవ్రమైన లేక జీర్ణించిన అన్ని రకాల బలహీనతలకు శక్తివంతమైన ఔషధము. (పై పూతకు మాత్రము) 25 M.L.L. సీసా 1 కి ధర రు. 10/- నికరం. ఉచిత కరపత్రములకు వ్రాయండి ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను. అన్ని ఆర్డర్లతోపాటు ఔషధము ధరలో సగం పంపవలెను. మిగతసొమ్ముకు వి. పి. పి. పంపబడును ప్యాకింగు మరియు ఫార్వార్డింగ్ ఛార్జీలు అదనం. *Orders to:*

**Jeevamritham Oushadha Sala,**

CALICUT - 1. (S. India)

Chief Physician: **Dr. K. N. RAMDAS** Phone 2419 & 3607

గమనిక : ఆంధ్ర, మధ్యప్రదేశ్ మరియు ఒరిస్సాలలోని అన్ని ముఖ్య పట్టణములకు స్టాకిస్టుల కావలెను. షరతులకు, నిబంధనలకు వ్రాయండి